మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 20.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 145 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

పంచమి

బుధవారం, సూర్యోదయం: 6-24, సూర్యాస్తమయం: 5-39. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి సాయంత్రం 5-28 వరకు. నక్షత్రం: పునర్వసు పగలు 2-49 వరకు. వర్జ్యం: రాత్రి 11-06 నుంచి రాత్రి 12-45 వరకు. రాహుకాలం: పగలు 12-01 నుంచి పగలు 1-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-39 నుంచి పగలు 12-24 వరకు. అమృతకాలం: పగలు 12-26 నుంచి పగలు 2-02 వరకు.

## నేడు 'మహా' ఎన్నికల సమరం



288 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ › 7

జార్ఖండ్ ఆఖరి విడత నేడే

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

### ఇదీ.. నేటి తెలంగాణ



**పాలనాసౌధం.. వికల దృశ్యం**

బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం.. హుస్సేన్‌సాగర్ తీరాన ఠీవిగా నిలబడిన పాలనాసౌధం. దేశం ఆశ్చర్యపోయేలా కేసీఆర్ సృష్టించిన అద్భుతం. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని నిత్యం ప్రకటిస్తున్న కాంగ్రెస్ పాలనలో దానిపైనా నీడలు కమ్ముకుంటున్నాయి. ప్రస్తుతం వాస్తుకోసం సచివాలయం గేట్లు మార్చే పనులు జరుగుతున్నాయి. పదేండ్ల నిర్మాణాత్మక పాలనకు, ప్రస్తుత 'కూల్చివేతల' పాలనకు మధ్య ఎంత తేడా ఉన్నదో చెప్పకనే చెప్తున్నట్టుంది చిత్రం.



**బుల్డోజర్ కూల్చివేతలు.. బతుకు బజారుపాలు**

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మంగళవారం మున్సిపల్ అధికారులు రోడ్డుపక్కన ఉన్న రెండు దుకాణాలను తొలగించారు. 40 ఏండ్ల నుంచి ఇక్కడే ఉన్నామని, ఇప్పుడు కూల్చేస్తే తామెలా బతకాలంటూ సెలూన్ షాప్ నిర్వాహకుడు ఇందిరాల రాంబాబు ఇలా జేసీబీకి అడ్డంగా పడుకుని నిరసన తెలిపారు.



**జరిమానా భయం.. పోయింది ప్రాణం**

కుళ్లిన కూరగాయలు రోడ్డుపై వేశారంటూ కూరగాయలు అమ్ముకునే బాలమ్మకు మక్తల్ మున్సిపల్ అధికారులు రూ.200 ఫైన్ వేశారు. మళ్లీ చెత్త వేస్తే పదివేలు జరిమానా వేస్తామని హెచ్చరించారు. ఆ మాటలతో వృద్ధురాలు ఒక్కసారిగా కుప్పకూలింది. దవాఖానకు తరలించే లోపే గుండెపోటుతో మరణించింది.

# అభివృద్ధిని అడ్డుకుంటే జైల్లో వేస్తా!

కాళ్లల్లో కట్టెలు పెడ్తే ఊచలు లెక్కబెట్టిస్తం

వరంగల్ సభలో రేవంత్‌రెడ్డి బెదిరింపులు

తెలంగాణ ద్రోహి మోదీకి కిషన్‌రెడ్డి గులాంగిరీ చేస్తున్నాడని సీఎం ఆగ్రహం



వరంగల్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): అభివృద్ధిని అడ్డుకుంటే జైలుకు పంపిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతలపై అసహనం వ్యక్తంచేశారు. మూసీ ప్రాజెక్టు పేరిట పేదల ఇండ్లను కూల్చడం, ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల భూములను గుంజుకోవడానికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్యమిస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అసహనంతో ఊగిపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న నేపథ్యంలో వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'ఇందిరా మహిళాశక్తి విజయోత్సవ సభ'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమే అయినా అసందర్భంగా › 10వ పేజీలో

## నాడు ముక్కలు.. నేడు తొక్కుడు

సీఎం రేవంత్ భాషపై విమర్శల వెల్లువ › 11

## రేవంత్ వదురుబోతు

ఈ సీఎం నోట బూతులు తప్ప నీతులు రావు

శాతగానోడికి మాటలెక్కువ, చేవలేనోడికి బూతులెక్కువ అన్నట్టుంది రేవంత్ పరిస్థితి › 10

ఏం ఒరగబెట్టిండ్రని విజయోత్సవాలు?: హరీశ్

# నిజనిర్ధారణపైనా నిర్బంధం

## ప్రజాసంఘాలపై పోలీసు జులుం.. లగచర్లకు వెళ్లకుండా అడ్డగింత



**కాంగ్రెస్ ఏడో గ్యారెంటీ నిర్బంధం**

ఫార్మాసిటీలు, ఇథనాల్ ఫ్యాక్టరీల దగ్గర ప్రజలు ఎవరూ సంతోషంగా లేరు. ప్రజల గోడు పట్టించుకోకుండా చేసేది అభివృద్ధి కాదు. కాంగ్రెస్ గెలిచినప్పుడు అక్కడ డీజేలు పెట్టి సంబురాలు జరుపుకొన్నారు. ఇప్పుడు అలాంటి వారిపై పోలీసులు ప్రయోగిస్తున్న భాష, ప్రభుత్వ వైఖరి సరిగా లేదు. పోలీసులు తమ ఇండ్లకు వచ్చి తలుపులు పగలగొట్టి అసభ్యంగా వ్యవహరించి తమ కొడుకులు, భర్తలను అరెస్ట్ చేశారని లగచర్ల మహిళలు వాపోతున్నారు. రేవంత్‌రెడ్డి పాలనతో నిర్బంధం ఏడో గ్యారెంటీ. – పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య

పెనుగులాటలో చినిగిన మహిళా నేతల దుస్తులు

నిజాలు బయటపడతాయనే అడ్డుకుంటున్నారా?

పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య మండిపాటు

లగచర్ల పాక్ బార్డర్లో ఉందా? కల్లోలిత ప్రాంతమా?

సామాజిక కార్యకర్తలపై ఇదేం దౌర్జన్యం?: కేటీఆర్

వికారాబాద్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): లగచర్ల బాధితులను కలిసి పరామర్శించేందుకు బయలుదేరిన మహిళా సంఘాల నిజ నిర్ధారణ కమిటీ సభ్యులను పోలీసులు అడ్డుకున్నారు. మహిళా సంఘాల జేఏసీ నాయకులు, పీవోడబ్ల్యూ సంధ్య, పద్మజాషా, ఝాన్సీ, అనసూయ, సజయ, సిస్టర్ లిల్లీ, గీతతో కూడిన నిజ నిర్ధారణ బృందం మంగళవారం లగచర్ల బాధితులను కలిసేందుకు వెళ్తుండగా బొంరాస్‌పేట మండలంలోని తుంకిమెట్ల వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు, కమిటీ సభ్యుల మధ్య పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో మహిళా సంఘాల నేతల దుస్తులు చినిగిపోవడంతో పోలీసులపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీతోపాటు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో మాట్లాడినప్పటికీ వారిని లగచర్ల వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. మీడియా లేకుండా వెళ్తామని, తమతోపాటు పోలీసులకు కూడా రావొచ్చని కోరినా పోలీసులు అనుమతించకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు ఆగ్రహం వ్యక్తం › 2వ పేజీలో

## చేతులు మారుతున్న వందల కోట్లు!



రేవంత్‌రెడ్డి అల్లుడి కంపెనీపై ఈడీకి ఫిర్యాదు

మ్యాక్స్‌బీన్ ఫార్మాపై లోతైన దర్యాప్తు జరపండి

సంస్థలో ముఖ్యమంత్రి అల్లుడికి 16 లక్షల షేర్లు

బ్యాంకులకు ఎగవేసి ఆస్తులు పెంచుకున్నారు

నిధుల మళ్లింపుపై పూర్తి విచారణ చేపట్టండి › 3

ఈడీకి ఫిర్యాదు చేసిన బీఆర్‌ఎస్ నేత క్రిశాంక్

## లగచర్ల సురేశ్ లొంగుబాటు

14 రోజుల రిమాండ్, సంగారెడ్డి జైలుకు తరలింపు › 2

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు

ఇకపై ఉద్యోగాలన్నీ నోటిఫికేషన్లతోనే భర్తీ


ఇప్పటికే క్రమబద్ధీకరించిన ఉద్యోగాలు యథాతథం


హైకోర్టు స్పష్టీకరణ › 12

## హిందీలో ఎల్‌ఐసీ వెబ్‌సైట్

భగ్గుమన్న తమిళ పార్టీలు › 7

దెబ్బకు దిగొచ్చిన బీమా సంస్థ






రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ వద్ద సర్వేను అడ్డుకున్న రైతులను బలవంతంగా పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్న పోలీసు సిబ్బంది

# పోలీస్ ఫోర్స్‌తో ఫోర్త్‌సిటీ సర్వే

నిరసన గొంతునొక్కేందుకు బలగాల ప్రయోగం

భారీ బందోబస్తు మధ్య ఫ్యూచర్ సిటీ రోడ్ల సర్వే

పలు గ్రామాల్లో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన

కందుకూరు, కొంగరకలాన్‌లో తిరగబడ్డ రైతులు

పెట్రోల్ పోసుకొని ఒకరి ఆత్మహత్యాయత్నం

అడ్డుకున్న పోలీసులు.. ఠాణాకు తరలింపు

ప్రాణం పోయినా భూములివ్వం: అన్నదాతలు

రంగారెడ్డి, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ)/కందుకూరు: అభివృద్ధి పేరిట రైతుల భూములను లాక్కొనేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఫార్మాసిటీ కోసం కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులపై రైతులు తిరగబడిన ఘటన మరువకముందే కందుకూరు మండలంలో ఫోర్త్‌సిటీ సర్వేకు › 3వ పేజీలో

**మా పొలాలను ఎందుకియ్యాలె..**



కాయకష్టం చేసుకుని జీవిస్తున్నాం. రోడ్డు కోసం నా పొలాన్ని ఎందుకు గుంజుకుంటరు? మేము ఎట్ల బతకాలె? ఇతరుల కోసం నా భూమిని ఎందుకిస్త?. సర్కారు నా భూమిని గుంజుకుంటనంటే ఊరుకోం.

- రామాత్ సోడమ్మ, రైతు

# 1,260 కోట్ల దోపిడీకి స్కెచ్?

## మద్యం ధరల పెంపు మాటున పావులు!

కొలిక్కి వచ్చిన బేసిక్ ధరల పెంపు నిర్ణయం

ఏపీ మద్యం ధరలే తెలంగాణలోనూ అమలు!

అనుయాయుల డిస్టిలరీలకు, బ్రూవరీలకు, సప్లయ్ కంపెనీలకు అదనపు తాయిలాలు?

పెట్టెకు 50 అడిగితే 75 చెల్లింపునకు సిద్ధం

అందుకోసమే పొరుగు రాష్ట్రం ఐఏఎస్ ఎంట్రీ!

బేసిక్ చెల్లింపుల నిర్ణయంలో ఆయనే కీలకం

మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ఉత్తర్వులు



నవంబర్ 19, (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో త్వరలో మద్యం ధరలు పెరగనున్నాయి. ఆ పెంచబోయే ధరల మాటున భారీ దోపిడీకి స్కెచ్ వేసినట్టు తెలుస్తున్నది. చట్టానికి చిక్కకుండా ఖజానాను కొల్లగొట్టే చక్కని వ్యూహం రచించినట్టు సమాచారం. అస్మదీయ డిస్టిలరీలకు, బ్రూవరీలకు, సప్లయ్ కంపెనీలకు కోరిన బేసిక్ ధరలు చెల్లించడానికి రంగం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. డిస్టిలరీలు ప్రతి పెట్టెకు రూ.50 వరకు అదనపు ధర చెల్లించాలని › 12వ పేజీలో



## ఎల్ఆర్ఎస్ టార్గెట్ 10వేల కోట్లు

ఖజానా నింపే ప్రయత్నంలో రేవంత్ సర్కార్

మార్కెట్ ధరలో 14 శాతం చార్జీల వసూలు

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్లియరెన్స్‌కు ఒత్తిడి

మున్సిపల్ కమిషనర్లకు రోజువారీ టార్గెట్లు › 12

పురపాలికల నుంచే రూ.7 వేల కోట్ల లక్ష్యం

# ప్రపంచ యుద్ధం దిశగా?

రష్యాపై దీర్ఘశ్రేణి క్షిపణులతో ఉక్రెయిన్ దాడి

అమెరికా అధ్యక్షుడు బైడెన్ అనుమతితో దూకుడు

స్పందనగా అణు విధానాన్ని మార్చుకున్న రష్యా

ఉక్రెయిన్‌పై అణుదాడికి వెనుకాడబోమని సంకేతం

తమపై ఉమ్మడి దాడిగా పరిగణిస్తామని ప్రకటన

ఇతర దేశాలకు విస్తరించనున్న ఇరు దేశాల సంక్షోభం



రష్యా- ఉక్రెయిన్ యుద్ధం మరింత ముదురుతున్నది. ఇప్పటివరకు రెండు దేశాల మధ్య నడిచిన యుద్ధం ఇప్పుడు ఇతర దేశాలకు విస్తరించే ప్రమాదం కనిపిస్తున్నది. అమెరికా సహా నాటో దేశాలు సైతం అనివార్యంగా యుద్ధంలో భాగమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో మూడో ప్రపంచ యుద్ధం ముంచుకొస్తున్నదనే భయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. › 7



## వడ్లు కొనాలని అధికారుల నిలదీత

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం తహసీల్దార్ కిష్టానాయక్, వ్యవసాయ శాఖాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులు ఒక్కసారిగా అధికారులను చుట్టుముట్టారు. 15 రోజుల నుంచి ధాన్యం ఎందుకు కొనడం లేదని నిలదీశారు. తేమ శాతం 14 లేదా 16 శాతం వస్తేనే కొనుగోలు చేస్తామని అధికారులు చెప్పడంతో వారిపైకి ఎగబడ్డారు. దీంతో 17 శాతం వరకు తేమ ఉన్నా కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో రైతులు సంతోషం వ్యక్తంచేశారు. - హన్వాడ